

SRI TV


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 ఫిబ్రవరి 2024




జనసేన JANASENA



12-02-2024

## జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణకు జోనల్ కమిటీల్లో ఐటీ విభాగానికీ, మరికొందరు సభ్యులకు స్థానం

2024 ఎన్నికలకు సంబంధించి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొనే కార్యక్రమాలు, సభల నిర్వహణ సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసిన సంగతి విదితమే. ఉత్తరాంధ్ర, గోదావరి, సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ 1, రాయలసీమ 2 జోన్లుగా ఈ కమిటీలు ఉంటాయి. ఈ కమిటీల్లో కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సభ్యులను నియమించారు. లీగల్, డాక్టర్స్ సెల్స్ నుంచి సభ్యులు ఉన్నారు. తాజాగా ఈ కమిటీల్లో మరికొందరు సభ్యులకు, ఐటీ సెల్ విభాగం సభ్యులకు స్థానం కల్పించారు.

### గోదావరి జోన్

**కో కన్వీనర్:** శ్రీ కొప్పిరెడ్డి నాగబాబు

**సభ్యులు:** శ్రీ మనోహర్ గుప్తా, శ్రీ ఆకుల శ్రీనివాస్, శ్రీ ఆడబాల సత్యనారాయణ, శ్రీ కరణం సుబ్రహ్మణ్యం, శ్రీ సంపత్ సత్యనారాయణ మూర్తి, శ్రీ తుమ్మ శ్రీను, శ్రీ వంగలపూడి నాగేంద్ర, శ్రీ సానబోయిన వీరభద్రరావు, శ్రీ అనుసూరి శ్రీను, శ్రీ మంచం సాయిబాబు, శ్రీ పసుపులేటి ఫణీంద్ర బాబు, శ్రీ తుమ్మల ప్రసాద్

### సెంట్రల్ ఆంధ్ర జోన్

**సభ్యులు:** శ్రీ తోట రాజ్ కుమార్, శ్రీ అలా శ్రీధర్, శ్రీ శ్రీపతి వంశీ శ్రీనివాస్, శ్రీ వేమూరి త్రినాథ్

### రాయలసీమ జోన్ 1

**కో కన్వీనర్:** శ్రీ పండ్రా రంజిత్ కుమార్, శ్రీ చెంగారి శివప్రసాద్

**సభ్యులు:** శ్రీ మాలే శివ, శ్రీ పోలిశెట్టి శ్రీనివాసులు, శ్రీ గుగ్గిళ్ళ నాగార్జున

### రాయలసీమ జోన్ 2

**కో-కన్వీనర్:** శ్రీ చల్లా వరుణ్

**సభ్యులు:** శ్రీ షేక్ షాలు బాషా,శ్రీ మరసు నాగ ప్రసాద్, శ్రీ సంక బేరి రామాంజనేయులు

### ఐటీ విభాగం సభ్యులు:

శ్రీ దాలయ్య కాళ్ళ, శ్రీ కె.వి.నాయుడు, శ్రీ జి.సతీష్ కుమార్ **(ఉత్తరాంధ్ర)**

శ్రీ గాలిదేవర తామేష్, శ్రీ పి.నాగబాబు, శ్రీ దుర్గబాబు సాధనాల, శ్రీ పెచ్చేటి ఆనంద్ కుమార్ **(గోదావరి)**

శ్రీ అడపా వాసు, శ్రీ కోటేష్ బాబు చవ్వాకుల, శ్రీ రవి కృష్ణ, శ్రీ కొమ్మూరి కృష్ణ చైతన్య, శ్రీ వివేక్ నెర్సు, శ్రీ శ్రీనివాసరావు పుప్పాల, శ్రీ యదల కోటేశ్వర రావు **(సెంట్రల్ ఆంధ్ర)**

శ్రీ వుయ్యాల శ్రీనివాస్, శ్రీ సల్లా గవాస్కర్, శ్రీ వెంకటేష్ యాపరాల, శ్రీ శివకృష్ణ నక్కల **(రాయలసీమ 1)**

శ్రీ శ్యామ్ సుందర్, శ్రీ పసుపులేటి సంజీవ్ కుమార్, శ్రీ ఎస్.లక్ష్మీకాంత్ రెడ్డి **(రాయలసీమ 2)**

జనసేన కేంద్ర కార్యాలయం
మంగళగిరి


**ANDHRA PRADESH**
Central Office :
D.NO. 11-1903, Sri Lakshmi Narasimha Colony,
Mangalagiri, Andhra Pradesh - 522503, India
Contact : +91 8645293016

**TELANGANA**
Plot No. 72, Prashasan Nagar,
Jubilee Hills, Hyderabad, Telangana - 500033, India,
Contact: 91-40-23545990

www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 13 ఫిబ్రవరి 2024







# ఘనంగా చిల్లపల్లి జన్మదినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం రాత్రి జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అలాగే జనసైనికులు వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ కు కట్టుబడి పనిచేయాలని రాబోయేది జనసేన-టిడిపి ప్రభుత్వమే అని అందరూ సంసిద్ధమై పవన్ బాటలో ముందుకు నడవాలి అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో కష్టపడి పని చేసేవారికి భవిష్యత్ లో పవర్ తో పాటు నామినేటెడ్ పదవులు వస్తాయి అని దానికి నాది భరోసా అన్నారు. 2019 ఎన్నికలలో సిపిఐకి జనసేన మద్దతు ఇస్తే సుమారు 10 వేల ఓట్లు వచ్చాయి. రానున్న ఎన్నికలలో జనసేన-టిడిపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మంచి కుటుంబాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాకు అందించారని, వారికి అండగా ఉంటానని చిల్లపల్లి అన్నారు. జనసేనకు బలం ఏమి ఆశించకుండా పని చేసేవారు ఉండటమే అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు చిల్లపల్లి శ్రీనివాసరావుతో భారీ కేక్ ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసరావును పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు, టిడిపి నాయకులు వందలాదిగా పాల్గొని చిల్లపల్లి శ్రీనివాసరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెడన సీటు జనసేనదే



శతఘ్ని న్యూస్: పెడన నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. నియోజవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై జనసేన పార్టీ నాయకులు ఈ పత్రిక సమావేశంలో చర్చించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పెడన నియోజవర్గం సీటును జనసేన పార్టీకి వస్తుందని జనసేన నాయకులు తెలియజేశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా పెడన నియోజకవర్గంలో జనసేన పార్టీ అనేక పోరాటాలు చేశామని తెలియజేశారు. మడ అడవులు కావచ్చు, మట్టి అక్రమ రవాణా కావచ్చు సమర్థవంతంగా ఎదుర్కొన్నది మేమేనని తెలియజేశారు. నియోజకవర్గ సమస్యలపై అనేక పోరాటాలు చేసామని, దానికి అనుగుణంగా అధికార పార్టీ అనేక అక్రమ కేసులు జనసేన పార్టీ నాయకులు పై పెట్టిందని ఈ సందర్భంగా తెలియజేశారు. పెడన నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, సాగునీరు సరిగా లేకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు జనసేనని కోరుకుంటున్నారని, ప్రజా సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్న జనసేనకే పట్టం కట్టాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనేక పత్రికల్లో ఇప్పటికే పెడన సీటును జనసేన కేటాయిస్తున్నట్లు అనేక వార్తలు వచ్చాయి. పెడన నియోజకవర్గం పవన్ కళ్యాణ్ దృష్టిలో ఉందని అందుకునే వారాహి యాత్ర కూడా పెడనలో నిర్వహించి బహిరంగ సభ పెట్టారని తెలియజేశారు. ఈ పత్రిక సమావేశంలో పెడన నియోజకవర్గ జనసేన నాయకులు ఎస్.వి.బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన హరి రామ్, పండమనేని శ్రీనివాస్, కార్యదర్శి కూనసాని నాగబాబు, కనపర్తి వెంకన్న, మట్ట నాగరాజు, గల్లా హరీష్, శీరం సంతోష్, చీర్ల నవీన్ కృష్ణ, ముద్దినేని రామకృష్ణ, సమ్మెట చిన్ని, బొమ్మిరెడ్డి భగవాన్, సమ్మెట గణపతి, అబ్దుల్ నజీర్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# మోసపోయిన బాధితుడికి అండగా జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం, టంగుటూరు మండలంలో తన్నీరు రవి తండ్రి పేరు శ్రీను అనే నిరుపేద వ్యక్తి బి.ఫాం వరకు చదువుకున్నాడు, టంగుటూరులో వైసిపి పార్టీకి చెందిన ఎస్.కె అలెగ్జాండర్ అనే వ్యక్తి చేతిలో మోసపోయాడు. రూపాయలు 1,50,000 ఇస్తే ఒంగోలులో రిమ్స్ హాస్పిటల్లో ఎం.ఎన్.ఓ పోస్ట్ ఇప్పిస్తాను, నా వెనుక వైసిపి పార్టీకి చెందిన పెద్ద పెద్ద వాళ్ళు ఉన్నారు అని ఎస్.కె అలెగ్జాండర్ చెప్పగా, రవి తల్లి తన కొడుకు భవిష్యత్తు కోసం పక్క వాళ్ళ దగ్గర అప్పు తీసుకొని వచ్చి 1,20,000 ఎస్.కె అలెగ్జాండర్ కి ఇవ్వడం జరిగింది. జాబు కోసం ఎన్నో రోజులు ఆశగా ఎదురుచూసిన బాధితులు చివరికి మోసపోయాము అని తెలుసుకొని టంగుటూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఎస్.కె అలెగ్జాండర్ పై చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. జనసేన వల్ల న్యాయం జరుగుతుంది అని భావించిన బాధితులు సోమవారం జనసేన నాయకులను కలవడం జరిగింది, మోసపోయిన బాధితులు వద్ద ఎస్.కె అలెగ్జాండర్ ఇచ్చిన ఎస్.బి.ఐ చెక్కు, ఎఫ్.ఐ.ఆర్ కాపీ, డబ్బులు ఇచ్చేటప్పుడు తీసుకున్న ఫోటో, ఉద్యోగం కోసం రాసుకున్న అగ్రిమెంట్, గతంలో వీరి గురించి పేపర్ లో వేసిన అన్ని పూర్తి ఆధారాలు ఉన్నాయి. బాధితులకు జనసేన పార్టీ కచ్చితంగా అండగా ఉంటుంది, న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తాము, న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి అతి తొందరలో బాధితుడికి న్యాయం చేస్తాము అని జనసేన పార్టీ కొండేపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ మరియు జరుగుమల్లి మండలం అధ్యక్షులు గూడా శశిభూషణ్ తెలియచేశారు.

# జనసేన, టీడీపీ కార్యకర్తలతో చిర్రి బాలరాజు ఇష్టాగోష్టి



శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం: టి.నరసాపురం మండలం, తెడ్లం గ్రామంలో మండల అధ్యక్షులు అడపా నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిర్రి బాలరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులను, జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను మర్యాదపూర్వం కలిసి ఇష్టాగోష్టిగా చర్చించారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, టికెట్ ఎవరికి వచ్చినా ఒకరికొకరు కలిసి పని చేసుకోవాలని, వైసీపీ నాయకులు ఓటమి భయంతో పుకార్లు సృష్టిస్తున్నారని ఏవి పట్టించుకోకుండా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దిరిశాల బ్రహ్మం, సంజయ్, దామోదర్ చౌదరి, బండి శ్రీనివాసరావు, గంఢ్ర కృపాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ



శతఘ్ని న్యూస్: అవనిగడ్డ నియోజకవర్గం, చల్లపల్లి మండలం, జనసేన పార్టీ నాయకులు అక్షయ ఫౌండేషన్ అధినేత మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్) ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఉమ్మడి కృష్ణాజిల్లా నాయకులు, కార్యదర్శులు, అవనిగడ్డ నియోజకవర్గం మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 13 ఫిబ్రవరి 2024







## ఘనంగా ముమ్మారెడ్డి జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి, నిరంతర ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ, గెలుపైనా, ఓటమైనా ప్రజలతోనే నా జీవనం అంటూ జన సైనికులందరిలో స్ఫూర్తిని నింపుతూ ముందుకు సాగుతున్న జననేత కూకట్పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి 5వ ఫేజ్ లోని జనసేన కార్యాలయంలో ఘనంగా నిర్వహించచడం జరిగింది. అభిమానులు మరియు కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేయడం జరిగింది. అనంతరం అభిమానులు భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు, అభిమానులు, మిత్రులు శ్రేయోభిలాషులు, పార్టీలకి అతీతంగా పాల్గొని ప్రేమ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## శంఖారావం విజయవంతం చేయాలని పిలుపు




శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గంలో మంగళవారం జరుగుతున్న నేపథ్యంలో సభప్రాంగణం దగ్గర రాష్ట్ర నాయుకులు కిమిడి కళావెంకటరావు టీడీపీ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ జనసేన పార్టీ ఇంచార్జ్ నిమ్మల నిబ్రమ్ మీడియాతో సమావేశం నిర్వహించచడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లోకేష్ కార్యక్రమం నీ విజయవంతం చేసే బాధ్యత నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయుకులు, జనసైనికులు వీరమహిళలతో పాటుగా నియోజకవర్గ ప్రజలు వచ్చి జయప్రదం చేయవలిసిందిగా తెలియజేశారు. ఎందుకంటే జగన్ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి శూన్యం ఐపోయింది అందుకే జనసేన–టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం రావాలి అని టీడీపీతో పాటుగా జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. రాబోయే ప్రభుత్వం జనసేన–టీడీపీ ఉమ్మడి ప్రభుత్వాన్నే ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్నారని మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన–టీడీపీ మండల నాయుకులు, పట్టణ నాయుకులు, గ్రామ నాయుకులు, కార్యకర్తలు సైనికులు పాల్గొన్నారు.



## పీలా రామకృష్ణకి అభినందనలు తెలిపిన శివదత్

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం, జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార కమిటీలో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లా కో–ఆర్డినేటర్ గా నియమితులైన పీలా రామకృష్ణకి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వారాహి విజయయాత్ర వాలంటీర్స్ కోర్ కమిటీ సభ్యులు శివదత్ బోడపాటి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## బొందిమడగల గ్రామంలో బాబు, పవన్ షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: పత్తికొండ: బొందిమడగల గ్రామంలో ఆదివారం బాబు పవన్ షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పత్తికొండ నియోజకవర్గం ఇంచార్జ్ కె ఈ శ్యామ్ కుమార్ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సిజి రాజశేఖర్ తుగ్గలి మండలం బొందిమడగల జనసేన నాయకులు స్థానిక తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో బొందిమడగల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అలాగే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇంటింటికి నీటి కుళాయి తల్లి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు అలాగే ప్రతి రైతుకు ఏటా 20,000 ఆర్థిక సాయం అందిస్తామని ఇంటింటికి ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు, రామచంద్ర, వెంకటేష్, సునీల్, సురేంద్ర రాజశేఖర్, మనోహర్ ఆజాద్ సంజీవ రాయుడు మల్లికార్జున శ్, రాజు, బాలరాజు, రియాజ్, ప్రసాద్, రాజు, రజనీకాంత్, ఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా కృష్ణపల్లిలో జనసేన జెండా ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం, పార్వతీపురం మండలం, కృష్ణపల్లి గ్రామంలో జనసేన పార్టీ నాయుకులు గుంట్రెడ్డి గౌరీశంకర్ మరియు కృష్ణపల్లి జనసేన టీమ్ ఆధ్వర్యంలో పార్వతీపురం మండల అధ్యక్షురాలు ఆగురుమణి అధ్యక్షతన ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు గారు, సాలూరు సమన్వయకర్త గేదెల రిషి వర్దన్, పార్వతీపురం ఐటీ కోర్డినేటర్ పైల సత్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనసేన పార్టీ నాయుకులు మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం జనసేన – టిడిపి కూటమి ప్రభుతమే అని, వైస్సార్సీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే స్థానచలనం చేస్తుంది కానీ జరగాల్సినది సీఎం స్థానచలనం అని, ఎలక్షన్స్ సమయంలో అవ్వ, అమ్మ, అక్క అంటూ నుదుట నిమురుతూ ప్రభుత్వంలోకి వస్తే సంపూర్ణ మధ్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చి, అమాంతంగా మద్యం ధరలు పెంచి నాసిరకమైన బ్రాండ్లు తీసుకోచ్చి జనాల సొమ్ము కాజేస్తున్నాడు అంటూ వాపోయారు. జనసేన–తెలుగు దేశం పొత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు అని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని, ఈసారి ఫ్యాన్ స్విచ్చాఫ్ అవ్వడం ఖాయమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలినాయుడు, సాలూరు జనసేన ఎక్స్ ఎమ్మెల్యే అభ్యర్థి బొనేలా గోవిందమ్మ, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శులు చిట్లు గణేష్, అల్లు రమేష్, గంటేడ స్వామినాయుడు, పార్వతీపురం నాయుకులు చందక అనిల్, ఖాతా విస్వేశ్వరావు, కాళీ, నరేష్, దుర్గ ప్రసాద్, మణి, జనార్దన్, భాస్కర్,రాజు శరత్ సీతానగరం నాయుకులు జై శంకర్ శివశంకర్, సాయికిరణ్, సత్యనారాయణ బలిజిపేట నాయుకులు అప్పలనాయుడు, శివ టిడిపి నాయుకులు, కృష్ణపల్లి జనసైనికులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.




# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 ఫిబ్రవరి 2024







## యాత్రా-2 సినిమా పేరుతో హార్సిలీ హిల్స్ లో భూ దందా




శతఘ్ని న్యూస్: మదనపల్లె: యాత్రా-2 సినిమా డైరెక్టర్ కి హార్సిలీ హిల్స్ లో రెండు ఎకరాల భూమిని కేటాయించడంపై ప్రభుత్వ భూములను సినిమా డైరెక్టర్ కు కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను దారా దత్తం చేయటాన్ని మదనపల్లి నియోజకవర్గం అఖిలపక్షం తీవ్రంగా ఖండించిన జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట విపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి గారు మాట్లాడుతూ మదనపల్లి మీదుగా రైల్వే లైన్ ని రద్దు చేపించి, హంద్రీ నివా నీటిని మదనపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో నింపకుండా పుంగునూర్ కీ తరలిస్తు, మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించకుండా, బిటీ కళాశాలను ప్రభుత్వ పరం చేయలేని ఈ వైసీపీ ప్రభుత్వం కోట్ల రూపాయల భూమిని కట్టబెట్టడాన్ని తీవ్రంగా ఖండిచారు. వెంటనే జీవోని రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గానికి చెందిన జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన పాటు భాస్కర్



శతఘ్ని న్యూస్: పలమనేరు నియోజకవర్గం: వి కోట మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు పాటు భాస్కర్ జనసేనలో చేరడం జరిగింది. వారిని సోమవారం వి కోటలో తన ఆఫీసులో టీడీపీ నాయకులు ఏఎంసీ ఎక్స్ చైర్మన్ రామన్న మరియ జనసేన పార్టీ పలమనేరు నియోజకవర్గం ఇంఛార్జి పసుపులేటి దిలీప్ మర్యాద పూర్వకంగా కలిసి పార్టీ బలోపేతానికి రాబోయే రోజుల్లో చేయవల్సిన కార్యక్రమాలు గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో వి. కోట మండల నాయకులు ఆయాజ్ బాషా, హరి, సబ్రమని, గంగాధర్, భరత్, ప్రవీణ్, రూరల్ మండల అధ్యక్షులు నాగరాజు, కళ్యాణ్, పవన్, టీడీపీ యువత పట్టణ కార్యదర్శి మంజు పాల్గొన్నారు.

## పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీలో భారీ చేరికలు



శతఘ్ని న్యూస్: పీలేరు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు 30 మంది యువత ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి సమీక్షంలో చేరడం జరిగింది. జిల్లా కార్యదర్శి రాష్ట్రంలో రాబోయేది ఉమ్మడి ప్రభుత్వమే ప్రతి ఒక్కరు కష్టపడి జనసేన పార్టీని ముందుకు తీసుకుని వెళ్లాలని చెప్పడం జరిగింది. పార్టీలో చేరిన వారు ఆనంద్, శ్రీనివాసులు, కుమార్, రెడ్డి సేకర, సురేష్, మహేష్, రవి రెడ్డి శేఖర్, అజయ్ కుమార్, లక్ష్మీపతి, చిట్టిబాబు పొట్టి రెడ్డి శేఖర్ సాయికుమార్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ ఉపాధ్యక్షుడు గురు మోహన్ ప్రధాన కార్యదర్శి గజేంద్ర కార్యదర్శి నవీన్ పాల్గొనడం జరిగింది.

## మొల్లేటి శ్రీనివాసరావును పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా రాజోలు నియోజకవర్గం మామిడికుదురు మండల టీడీపీ మండల అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాసరావు తల్లి కాలం చేశారు. వారి కుటుంబసభ్యులను జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, ఎంపిపి మేడిచర్ల సత్యవాణి రాము, వైస్ ఎంపిపి ఇంటిపల్లి ఆనందరాజు, మామిడికుదురు మండల అధ్యక్షులు జాలెం శ్రీనివాసరావు, రాజోలు మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్, మలికిపురం మండల అధ్యక్షులు మల్లిపూడి సత్తిబాబు, అబ్బాస్, కాత్రేనిపాడు నాగేంద్ర తదితరులు పరామర్శించడం జరిగింది.

## 45 వ డివిజన్ నుండి అధికార పార్టీకి చెందిన 15 మంది జనసేనలోకి చేరిక

శతఘ్ని న్యూస్: ఏలూరు, జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు ఏలూరులో రెడ్డి అప్పల నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి 45 వ డివిజన్ నుండి అధికార పార్టీకి చెందిన సుమారు 15మంది నాయకులు కార్యకర్తలు ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు ఆధ్వర్యంలో సోమవారం జనసేన పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది. వీరికి రెడ్డి అప్పల నాయుడు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరికి రానున్న 2024 ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్ళాలో అని దశ నిర్దేశం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటంలో మీరందరూ సహకరించాలని రానున్న రోజుల్లో ఏలూరు నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రెడ్డి అప్పల నాయుడు సూచించారు. రాబోయే రోజుల్లో జనసేన జెండా ఎగురవేయడం కోసం కావలసిన ప్రణాలికను రచించడం కోసం వ్యూహాత్మకంగా ఈరోజున ఉన్న అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే దిశగా మనమందరం కృషి చేయాలని కోరారు.




## బ్యాంకుపేట ప్రాంతంలో యుద్ధానికి మేము సిద్ధమే కార్యక్రమం




శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో బ్యాంకుపేట ప్రాంతంలో సిటీ కార్యదర్శి ముత్యాల దుర్గాప్రసాద్ మరియు సాయి యాదవ్ ఆధ్వర్యంలో దళితుల సంక్షేమ పధకాలను తీసేసిన జగన్ పై వై.సి.పి ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఈముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం అని అంటూ సభలు నిర్వహిస్తున్నాడనీ సిగ్గులేదా 27 దళితుల పధకాలు ఆపేసినందుకు అని ప్రశ్నించారు. దళితుల జీవితాలలో వెలుగు తెస్తా అని హామీలు, వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి, వారిపైనే ఎస్.సి ఎస్.టి కేసులు పెట్టి హిసిస్తున్నందుకు నిన్ను మళ్ళీ నెగ్గించాలా అని ఎత్తిపొడిచారు. దళితుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయకుండా వంచించాడు. ఈ జగన్మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. కాకినాడలోను, రాష్ట్రంలోను వై.సి.పిని ఇంటికి పంపేందుకు మేము సిద్ధం అని నినందించారు. ఈ కార్యక్రమంలో దౌర్ల ప్రవీణ, పోలవరపు రవి, పి.రాజేష్, దుర్గా శివకుమారి, దేవి, సాయి లక్ష్మి, మాధవి, దారపు శిరీష, బట్టు లీల మరియు జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 ఫిబ్రవరి 2024


## రాజానగరం నియోజకవర్గంలో వైస్సార్సీపీకి షాక్ ఇచ్చిన మహిళలు



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలంలో అధికార వైస్సార్సీపీ ప్రభుత్వ ఆగడాలు, అరాచకాలు చూసి విసిగి వేసారిపోయి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ నిత్యం ప్రజల గురించి పాటు పడుతూ.. ప్రజా క్షేమమే లక్ష్యంగా.. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న విధానం నచ్చి నేడు స్వచ్ఛందంగా మహిళలు బలరామకృష్ణ స్వగృహం నందు గౌరవపూర్వకంగా కలిసి జనసేన పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో అల్లు యజ్ఞవతి, ముచ్చకర్ల లక్ష్మి, ముచ్చకర్ల సావిత్రమ్మ, ముచ్చకర్ల భీమరాజు, ముచ్చకర్ల సత్యవేణి, జెట్టి మహేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## పలుకుటుంబాలకు మనోధైర్యాన్నిచ్చిన గరికపాటి



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, దర్శి నియోజకవర్గం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో దర్శి నియోజకవర్గ స్థాయిలో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ సోమవారం పలు కుటుంబాలను కలుసుకొని వారి బాగోగులను తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని నింపారు. కొంతమేర ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఓదార్చారు. దొనకొండ మండలం గుట్ట మీద పల్లెలో జనసేన కుటుంబ సభ్యుడైన గోరంట్ల వెంకటరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబంలో ఒకరిని కోల్పోవడం చాలా బాధ కలిగిస్తుందని వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వంతుగా కొంత ఆర్థిక సహాయం అందించి వారికి ధైర్యాన్ని కలుగజేశారు. అదేవిధంగా దొనకొండ లోని కొదమల ప్రవీణ్ ఇంటికి వెళ్లి వారి బాగోగులు తెలుసుకొని వారికే కొంత సహాయం అందించిన వెంకట్ ను పలువురు అభినందించారు. దొనకొండ మండలం ఎర్రబాలెం గ్రామంలో సగినాల భూతప్ప వారిని ఓదార్చారు. దొనకొండ మండలం రామాపురం గ్రామంలో మన పార్టీ సానుభూతిపరులు ముఖ్య నేతలైన పలువురిని ఆయన కలుసుకొని వారితో కొద్దిసేపు పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అదేవిధంగా గ్రామంలోని ముఖ్యులైన చిన్న కాశయ్య కుటుంబానికి కూడా కొంత ఆర్థిక సాయం అందించారు. ఇలా దర్శి దొనకొండ మండలాలలో మన గరికపాటి వెంకట్ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పేద ప్రజల బాగోగులను తెలుసుకొని ఇంటింటికి వెళ్లి ఓదార్చడం, పలువురు ముఖ్యనాయకులకి ఆదర్శంగా నిలిచారని గరికపాటి వెంకట్ ని అభినందించారు.

## నిడిగట్ల గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన శ్రీమతి బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం, నిడిగట్ల గ్రామంలో సోమవారం పలు కుటుంబాలను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు. ముందుగా నిడిగట్ల గ్రామానికి చెందిన కోరాడ అజయ్ ఇటీవల ప్రమాదంలో చనిపోయిన విషయం తెలుసుకొని నేడు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది. అదే గ్రామానికి చెందిన దేవిరెడ్డి శ్రీను అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన కుంచె సూర్యారావు గారు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మరో ధైర్యం తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన బి.పెద్ద సూర్యుడు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మరో ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.




## గుంటూరు తూర్పుని నేరేళ్ళ సురేష్ కు కేటాయించండి: ఆర్యవైశ్య రాజకీయ జేఏసీ




శతఘ్ని న్యూస్: గుంటూరు, సమాజ సేవకుడు, సౌమ్యుడు గత రెండు దశాబ్దాలుగా ఎంతోమంది అపన్నులకు ఎన్నో గుప్తదానాలు చేసిన గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ కు గుంటూరు తూర్పు నియోజకవర్గ సీటును కేటాయించాలని ఆర్యవైశ్య రాజకీయ జేఏసీ సభ్యులు అమరా శ్రీనివాస్, కొటా సురేష్ కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతోనూ, ఆధ్యాత్మికంగానూ సమాజంపై ఆర్యవైశ్యులు ఎంతో ప్రభావం చూపుతారన్నారు. దేశ స్వతంత్ర పోరాటంలోనూ, ప్రత్యేకాంధ్ర నిర్మాణంలోనూ, దేశ, రాష్ట్ర రాజకీయాల్లోనూ ఆర్యవైశ్యుల పాత్ర చరిత్రలో లిఖించబడిందన్నారు. రాష్ట్రంలో సుమారు 45 లక్షలు ఉన్న ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించడంలో అన్ని పార్టీలు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుందో అర్థం కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ఎంతో రాజకీయ ప్రాధాన్యం ఉండేదన్నారు. రాష్ట్రం విడిపోయాక మూడు నాలుగు సీట్లు మాత్రమే కేటాయించి ఆర్యవైశ్యులకు రాజకీయంగా పార్టీలు అన్యాయం చేస్తూనే ఉన్నాయని భావోద్వేగానికి గురయ్యారు. ఇలాంటి సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గుంటూరు అర్బన్ జిల్లా జనసేన పార్టీ అధినేతగా తమ ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన నేరేళ్ళ సురేష్ కు కేటాయించటంపై అప్పట్లోనే హర్షం వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే సీటును నేరేళ్ళ సురేష్ కు కేటాయించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కోరారు. ఈ ప్రభావం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య సామాజిక వర్గంపై అత్యంత ప్రభావితం చేస్తుందని జనసేనకు కొండంత అండగా తామంతా నిలుస్తామని తెలిపారు. తామంతా ఆర్థిక బలాన్ని, అంగ బలాన్ని అందించి సమాజంలోని అన్నివర్గాల మద్దతుతో నేరేళ్ళ సురేష్ ను గెలిపించి గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని పవన్ కళ్యాణ్ కు బహుమతిగా ఇస్తామని అమరా శ్రీనివాస్, కోటా సురేష్ తెలిపారు. పత్రికా సమావేశంలో వాసవి మార్కెట్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాస్, వైష్ణవి క్లాత్ మార్చంట్ అధ్యక్షుడు వాసుదేవరావు, కొండలరావు, మురళి, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 13 ఫిబ్రవరి 2024




## జనసేన-టిడిపి ప్రభుత్వం రాగానే పరిశ్రమలు తీసుకువస్తాను: అతికారి దినేష్



శతఘ్ని న్యూస్: నందలూరు మండల కేంద్రంకు విచ్చేసిన అతికారి దినేష్ కి పేటగడ్డ ప్రజలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా నందలూరు మండల జనసేన నాయకులు మస్తాన్ రాయల్, రత్నంలు అతికారి దినేష్ సహకారంతో ఆత్మీయ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన అతికారి దినేష్ తనను ఇంత అభిమానిస్తున్న పేటగడ్డ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ నన్ను ఇంత అభిమానిస్తున్న ఈ ప్రాంతం నాకు నా సొంత మండలం సిద్దవటం ఎలాగో నాకు నందలూరు మండలం అంతే అని తెలియజేశారు. నందలూరు యువత కొరిక మేర నందలూరు మండల కేంద్రంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామి ఇవ్వడం జరిగింది. అలాగే మన ప్రాంతం నుంచి వలసలు ఎక్కువగా ఇవి ఆగాలంటే మీ బిడ్డను అయిన నాకు అండగా ఉండండి మన ప్రాంతంలో జనసేన-టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిశ్రమను తీసుకవస్తాను అని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల నాయకులు కొట్టే శ్రీహరి, ఉపేంద్ర, నరసింహా చెర్రి, మంకు వెంకటేశ్, గుగ్గిళ్ళ నాగర్జున జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో జనసేనలో చేరిన యువత




శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్)లో సోమవారం రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో నందలూరు మండలం నూకినేని పంచాయతీ లోని బలిజపల్లెగ్రామం మరియు నందలూరు అరవపల్లికు చెందిన కొంత మంది యువత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు మరియు యల్లటూరు శ్రీనివాస రాజు నాయకత్వాన్ని బలంగా నమ్మి 20 మంది జనసేన పార్టీలో చేరారు. అందరికీ జనసేన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన యల్లటూరు శ్రీనివాస రాజు. ఈ కార్యక్రమంలో కోసన నందు, రాజేష్, కుమార్, చెరువుపల్లి హరి, సిద్దు, శ్రీను, శ్రీహరి, శివ, నరేంద్ర, చిన్న, పుత్తా మోహన్, బోనాసి వంశీ, వర్ల కార్తిక్, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఆకుల చలపతి, భారతాల ప్రశాంత్, తిప్పాయపల్లె ప్రశాంత్, వెంకటసుబ్బయ్య, మహేష్, సునీల్ గౌడ్, నాని, శ్రీకాంత్, వంశీ, కార్తిక్, చంద్రశేఖర్, మోహన్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ రక్షా నిధికి విరాళం ఇచ్చిన యల్లటూరు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజుని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ధర్మ రక్షా నిధికి యల్లటూరు శ్రీనివాస రాజు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాకర్ల రాముడు, జిల్లా అధ్యక్షులు పోకల ప్రభాకర్, సెక్రటరీ శ్రీనివాసుల నాయుడు, కార్యదర్శి రెడ్డయ్య రాజు, నియోజకవర్గ అధ్యక్షులు సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు చిలకా సత్యం: బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, ఆదివారం పరమపదించిన సత్తెనపల్లి మండలం, ధూళిపాళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ చిలకా సత్యం తన వ్యక్తిత్వంతో, సేవాభావంతో, స్నేహపూర్వక భావంతో అందరికి తలలో నాలుకలా ఉంటూ, అందరికీ చిరస్మరణీయుడిగా మిగిలిపోతారని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఉద్భోదించారు. సోమవారం సత్యం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన బొర్రా ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆదరణ కూటమిలో పాల్గొని సత్యంతో తన అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. తనకి ఒక అన్నలాగా అన్ని విధాలా తోడూనీడగా ఉన్న సత్యం నేడు అందరిని వదిలిపెట్టి పోతున్నందుకు బాధగా ఉందని గద్గధ స్వరంతో విలపించారు. అనంతరం సాగిన సత్యం అంతిమయాత్రలో పాల్గొని సత్యం మరణ పేటికని మోస్తూ సత్యం పట్ల తన స్నేహాన్ని, అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, సత్తెనపల్లి 7వ వార్డ్ కౌన్సిలర్ రంగశెట్టి సుమన్, జిల్లా ప్రచార కమిటీ బత్తుల కేశవ, సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షులు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్, నకరికల్లు మండల ఉపాధ్యక్షుడు షైక్ రఫీ షైక్ ఖాసీం అంచుల ఉదయ్ భాస్కర్ కడియం అంకమ్మరావు గట్టు శ్రీదేవి షేక్ ఖాసిం తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మ విభూషణ్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసిన చిన్నా జనసేన



శతఘ్ని న్యూస్: హైదరాబాద్, మెగా అభిమానుల ఆరాధ్య దైవం చిరంజీవికి దేశంలోనే రెండవ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ వచ్చిన సందర్భంగా చిరంజీవి బ్లడ్ బ్యాంకులో మద్రిపాడు మండల జనసేన పార్టీ నాయకులు చిన్నా జనసేన మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

## పద్మ విభూషణ్ చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేసిన పంద్రా రంజిత్



శతఘ్ని న్యూస్: కడప: సినీ నటుడు పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ మెగాస్టార్ చిరంజీవిని హైదరాబాద్ చిరంజీవి బ్లడ్ బ్యాంకులో అవార్డు వచ్చిన సందర్భంగా మెగా అభిమానులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసిన కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులును ఆప్యాయంగా పలకరించి పంద్రా రంజిత్ కుమార్ కడపలో చేస్తున్న రక్తదాన శిబిరాలు మరియు పలు సేవా కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకొని అతనిని చిరంజీవి అభినందించడం జరిగింది.

## పద్మవిభూషణుడికి శుభాకాంక్షలు తెలిపిన చక్రవర్తి



శతఘ్ని న్యూస్: హైదరాబాద్, తెలుగు చలనచిత్ర పరిశ్రమలో స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగి మూడు దశాబ్దాలుగా తెలుగు సినీ ఇండస్ట్రీలో నెంబర్ వన్ గా ఉంటూ బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ద్వారా కొన్ని లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపిన అపద్బాంధవుడు మెగాస్టార్ చిరంజీవికి ప్రతిష్టాత్మక పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా జనసేన పార్టీ హిందూపురం మండల అధ్యక్షుడు చక్రవర్తి హైదరాబాద్ లో ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
మంగళవారం, 13 ఫిబ్రవరి 2024




# పాడేరు జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం




శతఘ్ని న్యూస్: అల్లూరిసీతారామరాజు జిల్లా, పాడేరు జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు అధ్యక్షులుగా ఎన్నికైన అభ్యర్థులు ప్రమాణ స్వీకారం విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ప్రమాణస్వీకారం చేయించారు. పాడేరు జనసేన పార్టీ ఇన్చార్జ్ డా. వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి పాడేరు పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ జనసైనికులతో పాడేరు వీధుల్లో జనసేన నినాదం మారు మ్రోగిందని చెప్పాలి. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జనసేన పార్టీ రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ.. కచ్చితంగా అల్లూరి జిల్లా నుంచి జనసేన పార్టీ పోటీలో ఉంటుందని మీరంతా కష్టపడి పనిచేసి మీ ఆలోచన విధానాన్ని గిరిజన ప్రజలకు తెలియజేస్తూనే వారికి వాస్తవ రాజకీయాలపై పవన్ కళ్యాన్ ఆలోచన అవసరాన్ని తెలియజేయాలన్నారు. బాధ్యతలు త్రికరణశుద్ధిగా మోస్తూనే పనిచేయాలని ఇన్చార్జ్ గారి అడుగుజాడల్లో నడవాలని క్రమశిక్షణ ఉల్లంఘించరాదని అన్నారు. పాడేరు ఇన్చార్జ్ డా. గంగులయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ మార్పు కోసం ఎగిసిన జ్వాల వంటిదని ఎందరో చదువుకున్న యువరక్తంతో నిండిపోయిందని జనసేన పార్టీ గ్రౌండ్ లెవెల్ స్థాయిని తక్కువ అంచనా వేసే ప్రత్యర్థులకు కచ్చితంగా వచ్చ ఎన్నికలు ఒక గుణపాఠం కానుందని జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గం కైవసం చేసుకుంటుందన్నారు. ఈ రోజు ప్రమాణ స్వీకారం చేసిన వివిధ మండల అధ్యక్షులకు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ నాయకులు ఉపధ్యక్షురాలు కిట్లంగి పద్మ, కార్యదర్శి ఉల్లి సీతారామ్, సంయుక్త కార్యదర్శి కిల్లో రాజన్, వీరమహిళలు దివ్యలత, దుర్గాలత, పార్వతి, మండల అధ్యక్షులు మాసాడి భీమన్న, సీసాలి భూపాల్, టీవీ. రమణ, తల్లే త్రిమూర్తులు, వంతల బుజ్జిబాబు, కొయ్యం బాలరాజు, సుర్ల సుమన్, గూడెపు లక్ష్మణ్ రావు, పెద్దఎత్తుననియోజకవర్గ జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# దక్షిణ నియోజకవర్గంలో నిర్విరామంగా డా. కందుల సేవా కార్యక్రమాలు



శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొ న సా గు తు న్నా యి . ప్రతిరోజు పలు వార్డులలో పర్యటనలు చేస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తూ ఆయన ప్రజలకు మరింత దగ్గరవుతున్నారు. ఆయన వెళ్లిన ప్రతి చోట ప్రజలు సాదర స్వాగతం పలుకుతున్నారు. సుడిగాలి పర్యటనలో భాగంగా 34 వ వార్డు లక్ష్మీదేవి పేటలో నవ వధువు పి.ఎల్మాజికి బంగారు తాళిబొట్టు, పట్టుబట్టలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులకు మంచి చేయడమే తనకు తెలుసని చెప్పారు.

సేవే దైవంగా భావిస్తూ ప్రజలకు మంచి చేస్తున్నట్లు వెల్లడించారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు మద్దతు తెలియజేస్తూ సంపూర్ణ సహకారాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు. రానున్న ఎన్నికలలో ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు.

ప్రజలు కూడా అధికార మార్పుపై ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలు మాత్రం రాష్ట్రం రాజకీయాల్లో చాలా మార్పులు చోటు చేసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు అధ్యక్షులు నీలం రాజు, వాసుపల్లి నరేష్, ప్రసాద్, హరీష్, సతీష్, అజయ్, సతీష్ బద్రి, రాజేష్, రమణ, దేవి, లలిత, హేమ, కుమారి, దక్షిణ నియోజకవర్గం యువ నాయకులు కందుల కేదార్నాథ్, బద్రీనాథ్, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యాన్ని బుక్కేస్తున్న 6వ డివిజన్ వైకాపా నాయకులు: పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా సోమవారం 29వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 6వ డివిజన్ నీరుగంటి వీధిలో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలపై ఆమె మాట్లాడుతూ ఈ డివిజన్ లో పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని గడిచిన మూడు మాసాల నుంచి అందించ కుండా వారితో వేలిముద్రలు తీసుకోని రేపు ఇస్తాం ఎల్లుండి ఇస్తామని రేషన్ డీలర్లు కాలయాపన చేస్తున్నారని ఇదేమిటని స్థానిక ప్రజలు వలెంట్రిలను అడిగితే వారు కార్పొరేటర్ మీద డీలర్ల మీద పొంతనలేని సమాధానాలు చెపుతున్నారని మొత్తంగా చుసుకున్నట్లయితే ఈ వ్యవహారంలో ఆరవ డివిజన్ వైకాపా నాయకుల ప్రతి ఒక్కరి హస్తం ఉందని ఈ విశయాలన్ని సివిల్ సప్లయర్స్ అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అందరూ పేదలకు ఇవ్వ వలసిన బియ్యాన్ని అక్రమంగా అమ్ముకొని బాగలు వేసుకొని లెక్కలు పంచుకుంటున్నారని వచ్చేది జనసేన టీడీపీ ప్రభుత్వమే అని అందరి లెక్కలు,అవినీతిని తెలుస్తామని ఈ బియ్యం అవినీతిలో ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డికి కూడా వాటా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేననాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జనసేనలో ముస్లింలకు సముచిత స్థానం ఉంటుంది: స్రవంతి రెడ్డి

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండలం, కార్వేటి నగరం గ్రామపంచాయతీ, ముస్లిం కాలనీలో జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన నియోజకవర్గం ఇంచార్జి డా.యుగంధర్ పొన్న సతీమణి స్రవంతి రెడ్డి హాజరయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పద్మ సరస్సు లేఔట్ లో ముస్లిం సోదరులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయకపోగా, అది కరోనా సమయమైనప్పటికీ వారికోసం ఒకరోజు నిరసన దీక్ష చేయగా, అధికారులు వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగింది. అదే రోజు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని జనసేన ఆఫీసు ముందు చేసిన నిరసన దీక్షకు జనసేన ఇన్చార్జి యుగంధర్ పొన్న మరియు నాయకుల మీద కేసు నమోదు చేశారు. ఈ ఈ విధంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో వేలాది కార్యక్రమాలు నియోజకవర్గంలో ఉన్న ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పోరాటాలు ధర్నాలు నిరసనలు నిరాహార దీక్షలు ఆమరణ నిరాహార దీక్షలు చేసారు. అందుకే ఒకసారి జనసేన పార్టీకి అవకాశం ఇవ్వండి అని ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. జనసేన, తెలుగుదేశం అధికారంలోకి రాగానే కార్వేటి నగరంలో ఉన్న ముస్లిం సోదరులకు ఏదిగా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జనసేన పార్టీలో ఈ రాష్ట్రంలో ముస్లింలకు సమచితమైన స్థానం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల బూత్ కన్వినర్ మండి సురేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సెల్వి, టౌన్ ఉపాధ్యక్షులు చిరంజీవి, చంద్ర, ప్రధాన కార్యదర్శి మహేంద్ర, మీన, కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రుద్ర, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, వెదురు కుప్పం మండల ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, ప్రధాన కార్యదర్శి బెనర్జీ, కాపు యువసేన మండల అధ్యక్షులు మాదాసి వెంకటేష్, జనసైనికుడు సునీల్, సీనియర్ నాయకులు రూపేష్, వీరమహిళ మంజుల పాల్గొన్నారు.



# తక్కెడ నరసింహారావుకు నివాళులర్పించిన శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి



శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల మండలంలోని కీసర గ్రామం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ తక్కెడ వెంకటేశ్వరరావు కుమారుడు తక్కెడ నరసింహారావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తెప్పలి కోటేశ్వరరావు, తాడిబోయిన సూర్యతేజ, పురంశెట్టి నాగేంద్ర టీం పవన్ ఆర్మీ, కొమ్మవరపు స్వామి వివిధ గ్రామాల జనసైనికులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




జనసేన JANASENA



12-02-2024

## జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార కమిటీ

| | |
|---|---|
| ఛైర్మన్ | : శ్రీ గవర ఉదయ్ శ్రీనివాస్ (బన్నివాస్) |
| వైస్ ఛైర్మన్ | : శ్రీ యాతం నగేష్ బాబు |
| | : శ్రీ షేక్ జాని మాస్టర్ |
| సెక్రటరీ | : శ్రీ వబిలిశెట్టి రామకృష్ణ |
| జాయింట్ సెక్రటరీ | : 1) శ్రీ పోగిరి సురేష్ బాబు |
| | 2) శ్రీ బెల్లంకొండ అనిల్ కుమార్ |
| | 3) శ్రీ బండి రమేష్ కుమార్ |

## ఉమ్మడి జిల్లాల కో ఆర్డినేటర్లు

| | |
|---|---|
| 1. శ్రీ కంచరాన అనిల్ | శ్రీకాకుళం జిల్లా |
| 2. శ్రీ కోట్ల కృష్ణ | విజయనగరం జిల్లా |
| 3. శ్రీ పీలా రామకృష్ణ | విశాఖపట్నం జిల్లా |
| 4. శ్రీ శిఖ బాల కోటేశ్వరరావు | గుంటూరు జిల్లా |
| 5. శ్రీ జడ బాల నాగేంద్ర | ప్రకాశం జిల్లా |
| 6. శ్రీ ఈగి సురేష్ | నెల్లూరు జిల్లా |
| 7. శ్రీ కె. దినేష్ జైన్ | చిత్తూరు జిల్లా |
| 8. శ్రీ ఎ.వి. చలపతి | అనంతపురం జిల్లా |
| 9. శ్రీ పత్తి విశ్వనాథ్ (విస్సు) | కడప జిల్లా |
| 10. శ్రీ కర్నాటి శ్రీరాములు | కర్నూలు జిల్లా |
| 11. శ్రీ తులా రామలింగేశ్వరరావు(లింగా) | పశ్చిమ గోదావరి జిల్లా |
| 12. శ్రీ గెడ్డం శివ | తూర్పు గోదావరి జిల్లా |
| 13. శ్రీ పులి వెంకట కామేశ్వరరావు | కృష్ణా జిల్లా |
| 14. శ్రీ తిరుపతి సురేష్, | విజయవాడ అర్బన్ |

జనసేన కేంద్ర కార్యాలయం
మంగళగిరి

ANDHRA PRADESH
Central Office :
D.NO. 11-1903, Sri Lakshmi Narasimha Colony,
Mangalagiri, Andhra Pradesh - 522503, India
Contact : +91 8645293016

TELANGANA
Plot No. 72, Prashasan Nagar,
Jubilee Hills, Hyderabad, Telangana - 500033, India,
Contact: 91-40-23545990

www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty